17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 4 ఫిబ్రవరి 2024 : పేజీలు 10

### హామీలను నెరవేర్చకుంటే

# ప్రజా ఉద్యమాలు చేపడతాం

## మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ





- గడచిన పదేళ్లలో టీఆర్ఎస్ పాలనలో కరెంటు పోలేదు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంటు పోతుంది
- హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారు
- కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికా రంలోకి వచ్చిందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృఎత స్థాయి సమావేశాన్ని శనివారం కూకట్పల్లిలోని ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్రృమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ చీకటి ఉంటేనే వెలుతురు మిగతా 2లో

### మోడీ విజన్... విజయ్ సూరానా

# యాక్షన్ ప్లాన్

- మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థిగా విజయ్ సూరానా...?
- అవకాశం ఇవ్వండి...ఎంపీగా గెలిచి వస్తా
- కేంద్రంలో ఏర్పడేది మళ్ళీ బిజెపి ప్రభుత్వమే
- బిజెపి సీనియర్ నేత విజయ్ సూరానా





డిప్యూటీ సిటీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: పార్టీ అధిష్టానం అవకాశం ఇచ్చి ఆదేశిస్తే మల్కాజ్గిరి ఎంపీగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని బిజెపి సీనియర్ నేత విజయ్ సూరానా ధీమా వ్యక్తం చేశారు. శనివారం మారేడ్ పల్లి లోని అయన కార్యాలయంలో మీడియాతో పలు విషయాలను వెల్లడించారు.సురానా ఇండస్ట్రీస్ పేరుతో గత 50 ఏళ్లుగా మిగతా 2లో

### నులి పురుగుల నివారణకు పటిష్ఠ

# చర్యలు తీసుకోవాలి



### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో నులి పురుగుల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో మిగతా 2లో

# ఆటో వర్కర్ల సమస్య పరిష్కరిస్తా



### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మెజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ సెవెన్ సీటర్స్ ఆటో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెవెన్ సీటర్స్ అసోసియే షన్ సభ్యులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృఎష్టికి తీసుకెళ్లారు. బి.ఎన్. రెడ్డి. నగర్ నుంచి సంతోష్ నగర్,ఎల్.బి.నగర్ నుంచి సంతోష్ నగర్ వరకు గతంలో ఆటోలో నడిపి ఉపాధి పొందేవారు. మిగతా 2లో

# హామీలను నెరవేర్చకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతాం



**మొదటి పేజి తరువాయి :**తెలుస్తుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. చిన్న పిల్లలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలను గుర్తు చేయాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృాఎద్ధికి ఓటేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మధ్య తేడా కేవలం 1.8 శాతమేనని గుర్తు చేశారు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. తాము వందరోజుల పాటు వేచి చూస్తామని.. ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటే ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఫ్రీ బస్ పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ సరైనన్ని బస్సులు లేకుండా పథకం అమలు చేయటం వల్ల బస్సులలో ప్రయాణించే మహిళలు, పురుషులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఫ్రీ బస్ పథకం వల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోజు వరకు 16 మంది ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ప్రతి నెల పదివేల రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపించాలంటే రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ఈనాడు కూకట్ పల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తాను గెలిచాను అంటే దానికి కేటీఆర్, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృాఎద్ధి , సంక్షేమమే అని తెలిపారు. ఎంతో నిబద్ధతతో పనిచేసే కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నాకు అండగా ఉండి ఇంత మెజారిటీ సాధించడానికి కృాఎషి చేశారని వారిని ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గానికి గతంలో పదవుల పంపకం విషయంలో కొంత అన్యాయం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కూకట్ పల్లి నియోజకవర్గంకు పెద్దపీట వేయాలని కేటీఆర్ కోరారు. అలాగే ఎంతో విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి ఆయనేనని అన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు, కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ విజన్... విజయ్ సూరానా యాక్షన్ ప్లాన్



**మొదటి పేజి తరువాయి :**మల్కాజ్ గిరి పరిధిలో వ్యాపారం నిర్వహిస్తూ అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలలో పేరు తెచ్చుకున్నానని చెప్పారు.ప్రస్తుతం బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో సహ కోశాధికారిగా,సికింద్రాబాద్ మహంకాళి కంటోన్మెంట్ ప్రాంతానికి బీజేపీ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నానని.... ఎంఎస్ఎంఈ గవర్నెన్స్ కౌన్సిల్ కు దేశంలో ఉన్న 7 మంది సభ్యుల్లో నేను ఒకరుగా ఉండి సంస్థల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నా అన్నారు.అంతే కాకుండా తెలంగాణ మార్వాడి ఫెడరేషన్ ఉపాధ్యక్షునిగా, గో రక్షణ సేవా సమితి వైస్ చైర్మన్ గా, రాజస్థానీ సేవా సంఘం ఉపాధ్యక్షునిగా సేవలందిస్తున్నానని విజయ్ వెల్లడించారు.పార్టీలో చేరిన నాటి నుండి పార్టీ బలోపేతం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టానని, నా ఆధ్వర్యంలో వందలాది మంది ని పార్టీలో చేర్పించాలని చెప్పారు.2023 ఆగస్ట్ 23 న రాష్టానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీను బేగం పేట ఎయిర్ పోర్ట్ లో ఆహ్వానించే అరుదైన అవకాశం లభించిందనీ అన్నారు.ముఖ్యంగా



మల్కాజ్ గిరి పరిధిలో పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్, మురికివాడలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో సదుపాయాలు, వరద ముంపు ప్రాంతాలు, డ్రైనేజీ,



త్రాగునీరు, పేదలకు ఇళ్లనిర్మాణం, కాలుష్యం, కంటోన్మెంట్ పరిధిలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకున్నానని వాటి పరిష్కారం కోసం మార్గాలను రూపొందించానని చెప్పారు.ఈ ఎన్నికల్లో నాకు మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిగా బీజేపి నుండి అవకాశం వస్తే నియోజకవర్గంలో ఖచ్చితంగా మార్పు తీసుకువస్తానని స్పష్టం చేశారుఈసారి ఖచ్చితంగా కేంద్రంలో 400 సీట్లు పైగా బిజెపి గెలుచుకుని మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపిస్తారని తాను ఆశిస్తున్నానఅని విజయ్ అన్నారు.

# 10వ తేదీన నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం : ఎమ్మెల్యే తలసాని

సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఈ నెల 10 వ తేదీన ఉదయం 10 గంటలకు సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని పార్టీకి చెందిన కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, డివిజన్ అద్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు, అభిమానులు పాల్గొంటారని చెప్పారు. పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఆరు గ్యారెంటీల అమలుకు ఇంకా 40 రోజులే ...**

రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు ప్రకటించిన 100 రోజులలో 60 రోజులు గడిచాయని, ఇంకా 40 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అన్నారు. గడువులోగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజల పక్షాన పోరాడేందుకు వెనుకాడబోమని చెప్పారు. ఇప్పటికే 2 హామీలను అమలు చేస్తున్నామని చేస్తున్న ప్రచారం అవాస్తవమని, కేవలం బస్సులలో ఉచిత ప్రయాణం కార్యక్రమం ఒక్కటే అమలు అవుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా తాము అధికారంలో లేమని అదైర్య పడొద్దని, గతంలో మాదిరిగానే అన్ని వేళలా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులను మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం నిధులు లేవనే కారణంతో పనులను అడ్డుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారని అన్నారు. కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, పార్టీ నాయకులు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, కార్పొరేటర్‌లు కొలను లక్ష్మి, టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, ఆకుల రూప, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, ఆకుల హరి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ఆటో వర్కర్ల సమస్య పరిష్కరిస్తా

**మొదటి పేజి తరువాయి :**కానీ ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అధికారులు సంతోష్ నగర్ వరకు రాకుండా కేవలం ఆర్.టీ.సీ.కాలనీ వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందనీ పేర్కొన్నారు.దింతో ప్రయాణికులు ఎవరు మా ఆటో ఎక్కడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకవేళ వెల్లినట్లు అయితే చాలన్లు రాయడం జరుగుతుంది అని తెలిపారు.కావున మా సమస్యను స్వీకరించి మమ్ముల్లనుఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధించిన సంతోష్ నగర్ మరియు ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఏ.సీ.పీ.గార్లచే ఫోన్లో మాట్లాడడం జరిగింది.ఆటో డ్రైవర్ల ఇబ్బందులు వారికి వివరించడం జరిగింది.దానిలో బాగంగా రెండు రోజుల్లో సంబంధించిన పోలీస్ అధికారులచే సమావేశం ఏర్పాటు చేసి తగు న్యాయం చేస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.దానికి ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెవెన్ సీటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంతు యాదవ్,ఉపాదక్షులు ఛాన్ పాషా,అజీమ్,జనరల్ సెక్రటరీ మహేందర్, జాయింట్ సెక్రటరీ నర్సింహ,కోశాధికారి లింగం,సభ్యులు లింగమయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**జిల్లా కలెక్టరు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంతో సంబంధం ఉన్న వైద్య,విద్య,సాంఘిక సంక్షేమ,వెనుకబడిన తరగతులు,ట్రైబల్ వెల్ఫేర్,మైనార్టీ ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారను. 1నుంచి 19సంవత్సరాలలోపు వరకు అందరు పిల్లలకు ఆల్బెండల్ జోల్ మాత్రలు వేయాలని,అందుకు అన్ని పాఠశాలలు,కాలేజీల్లో విద్యార్థి,విద్యార్థులకు నిర్దేశించిన ప్రకారం ఈ మాత్రలు వేయాలన్నారు. 100శాతం లక్ష్యం సాధించుటకై ప్రణాళికలు రూపొందించాలని,హైదరాబాద్ జిల్లాలో సుమారు 10లక్షలకుపైగా పిల్లలకు ఈ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని,ప్రభుత్వ విద్యా సంస్థలతోపాటు ప్రైవేట్,అంగన్‌వాడి,శిశు విహార్ కేంద్రాల్లోకూడ ఈ మాత్రలు అందజేయాలన్నారు. నులి పురుగులవల్ల పిల్లల్లో న్యూట్రిషన్ ఆహారాన్ని పిల్లలకు అందకుండా చేస్తాయని,దీనివల్ల పిల్లలు జ్ఞానంలో వెనుకబడి ఉంటారని,నీరసంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. వెంటి,డి.డబ్ల్యు. ఓ. అక్కేశ్వర్‌రావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యాదయ్య,బి.సి. సంక్షేమాధికారి జి. ఆశన్న,మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఎం.పి.సీటుకు దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నేత ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ సీటునుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకుగాను కాంగ్రెస్ పార్టీ తరపున కార్వాన్ నియోజకవర్గంకు చెందిన కార్వాన్ ఇన్‌ఛార్జి ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హజ్రీ ప్రత్యేకంగా పార్టీ నేతలతోకల్సి శనివారం తన దరఖాస్తును గాంధీభవన్‌లో సమర్పించారు. పార్టీ ఆధీష్టానం తనకు ఎం.పి. టిక్కెట్టును కేటాయిస్తే తప్పకుండా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఏగురవేస్తానన్నారు.



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం మారగానే తెలంగాణలో మారుతున్న వాతావరణంపై కవి ఆర్ద్ర స్పందన ఇలా...ఫలితాలు తేలనేలేదు.నాగార్జునసాగరంపై జలవివాదం..పక్కోడు అదును కోసం పొంచే ఉన్నాడు.నిలిచి పోరుచేసినోడు ప్రతిపక్షంలో ఒదిగాడని వలసపక్షులు గట్టుదాటుతున్నాయి..ఇక్కడ కూసిన పిట్ట అక్కడ అదేపాట పాడుతుంది..కూర్చున్న కొమ్మపై వాలి కొమ్మనే పొడుస్తుంది..గస్తీ ముమ్మరం చేయాలి.తప్పులను దిద్దుకోవాలి..జెండా ఎగరాలి! (ఆర్ద్ర).

# డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్న ముఠా అరెస్ట్




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పార్ట్ టైం జాబ్స్ కోసం ఎదురుచూస్తున్న వారికి డేటా ఎంట్రీ ఆపరేటర్గా అవకాశం కల్పిస్తామని ఫ్లోరా సొల్యూషన్స్ లో డేటా ఎంట్రీ ఉద్యోగాలు అని సోషల్ మీడియాలో ప్రకటనలు ఇవ్వడంతో నిరుద్యోగులు దానికి ఆశపడ్డారు. వారిచ్చిన నెంబర్లకు కాల్ చేసి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అయితే.. ఉద్యోగాల్లో చేర్చుకున్న లాగిన్ ఐడీ పంపించి పని చేయమని సూచిస్తుంది. అదంతా నిజమేనని నమ్మిన బాధితులు ఆ సంస్థ ఇచ్చిన పనిని పూర్తి చేశారు. తర్వాత కంపెనీ రూల్స్ అతిక్రమించారని ఫేక్ నోటీసులు పెట్టి.. కేసు నమోదు చేయకుండా ఉండాలంటే డబ్బులు కట్టాలని బెదిరించి డబ్బులను తీసుకునేవారు. ఇలా ఎంతో మందిని మోసం చేసి భారీగా వసూలు చేశారు. హైదరాబాద్కు చెందిన ఓ మహిళ ఈ ఫేక్ లీగల్ నోటీసుకు భయపడి రూ.6.17 లక్షలు చెల్లించింది. చివరకు మోసపోయామని గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు శనివారం నిందితులను అరెస్టు చేశారు. నలుగురు నిందితుల్లో ఏ1గా ఉన్న వ్యక్తి గతంలో టెలీకాలర్గా పనిచేశాడని, తన మిత్రులతో కలిసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలింది. వారి నుంచి 6 మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్టాప్తో పాటు 5 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై మొత్తం 358 కేసులు ఉండగా, ఒక్క తెలంగాణలోనే 28 నమోదైనట్లు పోలీసులు తెలిపారు. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ముఠా బాధితులు ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఇలాంటి ఫేక్ ముఠా చేతుల్లో నిరుద్యోగులు మోసపోవద్దంటూ పోలీసులు సూచించారు.

# షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలియజేసిన సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ షబ్బీర్ అలీ ని వారి కార్యాలయంలో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆయనకు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



**IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD**
0. S. No. 337 of 2024
Between:
SHAHNAZ ANSARI @ SHAHNAZ MUSTAFA and others ...Plaintiffs
and
The Tahsildar, Golkonda Mandal. Hyd. & another ... Defendants
NOTICE
To
ALL CONCERNED

Please take notice that the plaintiffs have filed the above suit against the defendants for Declaration to Declare the Plaintiffs as Legal Heirs and Successors of late Syed Mustafa Ali, who died on 01-04-2021, The above case is posted on 21-03-2024 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble court on 21-03-2024, at 10.30 a.m. either in person or through Advocate, failing which the matter will be decided in your absence as per law. Hence this Notice

// BY THE ORDER OF THE HON'BLE COURT//
M/s. **G. JAGADISHWAR RAO, P. SHIVA KUMAR DAS**
Advocate's
Res. & Off: 27, Balaji Nagar Gudimalkapur, Mehipatnam, Hyderabad - 26, T.S.
Cell: 9394845746

# కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ పరిధిలోని కుమ్మరి బస్తి లో జి.హెచ్.ఎం.సి నిధులు 53 లక్షల 30 వేలు రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే సుల్తాన్ అల్వా బస్తిలో ఒక్క కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగింది. మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే చంపాపేట్ బస్తిలో మిగిలి ఉన్న సిసి రోడ్ నిర్మాణ పనులు వేయిస్తామని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. డివిజన్ లో అన్ని కాలనీ లలో , బస్తీలలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బస్తివాసులు రాజయ్య, నర్సింగ్ రావు, సుదర్శన్ గౌడ్, లక్ష్మమ్మ, అనిత, సువర్ణ, కవిత, యాదమ్మ, సరిత, మాధవి బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ గౌడ్, గోదూరు అవినాష్ రెడ్డి, యోగి రాజ్, అనిల్, పాశం శ్రీశైలం, రాజేష్, భానుకర రమేష్, అంజి, రామాంజి, కళ్యాణ్, మల్లేష్, అఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా రాందేవ్ ఆసుపత్రిలో ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్




కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో భాగంగా రాందేవ్ రావు ఆసుపత్రి దత్తత తీసుకున్న పాఠశాలలలోని 9 నుండి 15 సంవత్సరంలోపు ఉన్న బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం ఉచితంగా వ్యాక్సిన్ కార్యక్రమంలో నిర్వహించారు. ప్రతి బుధవారం, శనివారము నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా 18 నుండి 45 సంవత్సరాల లోవు ఉన్న రాందేవ్ రావు ఆసుపత్రి సిబ్బందికి కూడా ఉచితంగా మూడు డోసుల సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడంతో బాచుపల్లి కి చెందిన మెరుగు సుచరిత తన తల్లి విజయ వాణి, పిల్లలు నిషిత్, నియతి పేర్ల మీద, ఇలాంటి సేవలు మరి కొంతమందికి చేరాలని 60 వేల రూపాయలను రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రాందేవ్ రావు ఆసుపత్రి యాజమాన్యంతో పాటు డాక్టర్ ఛాయాదేవి విరాళం అందజేసిన మెరుగు సుచరితకు, ఆమె కుటుంబాన్ని అభినందించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డివిజన్ అభివృద్ధి నా లక్ష్యం

## -కార్పొరేటర్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ ని పరిధిలోని కాలనీ లలోఉద్యానవనాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని భీమా నగర్ పార్కు ప్రహరీ గోడ నిర్మాణాలకు జిహెచ్ఎంసి నిధులు 13 లక్షల రూపాయలను మంజూరు చేయించి చేపడుతున్న పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బానోత్ సుజాత నాయక్ మాట్లాడుతూ డివిజన్లో ఏ కాలనీలో సమస్య ఉన్న తమ దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తా నన్నారు. ప్రధాన సమస్యలన్నిటిని ప్రణాళికాబద్ధంగా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా నరసింహారెడ్డి ,నరేష్, వెంకట్ గౌడ్ ,నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత, మల్లేష్ గౌడ్ రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తాజ్ డెక్కన్లో ఐవీవై ఓవర్సీస్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2024



సోమాజిగూడ/మేజర్ న్యూస్: విదేశాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లోని కోర్సులు, విద్యావకాశాలు, పలు ఎంట్రన్స్ టెస్ట్ లలో చేయాల్సిన స్కోర్స్ లాంటి వాటి గురించి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. శనివారం బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ ఐవీవై ఓవర్సీస్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2024 పేరిట ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. సుమారు 1000మంది విద్యార్థులతో పాటు ఆయా యూనివర్సిటీల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ప్రముఖ దేశాలైన యూఎస్ఏ, ఆస్ట్రేలియా, యూకే, కెనెడా, న్యూజిలెండ్, ఐర్లాండ్ వంటి దేశాల్లో విద్యావకాశాలు, ఆయా యూనివర్సిటీల స్థితిగతుల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి అవగాహనా సదస్సుల ద్వారా విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యావకాశాలను గురించి తెలుసుకోవడానికి చాలా ఉపయుక్తంగా ఉంటుందని ఐవీవై ఎండీలు గిరి శ్రీనివాసరావు బొంగరాల, రామ్ బొంగరాల తెలిపారు. కార్యక్రమంలో సేల్స్ హెడ్ శివశంకర్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL.METROPOLITAN MAGISTRATE. HAYATHNAGAR, RANGA REDDY DISTRICT. AT HAYATHNAGAR**
O.S.No. 37 of 2024
Between:-
Smt.S.Parijatha .. Plaintiff
And
1. Savrala Krishnanad 2. Savrala Brahmanand
3. All Concerned ..Defendants
To
D-3 ALL CONCERNED

Take notice that the Plaintiff filed the above Suit for Declaration declaring the Plaintiff is the Legal Heir and Successor of deceased S.Shivanand, who died on 20-05-2005 in respect of 1/3rd share in the Suit Schedule Property and the suit is stands posted to 15/02/2024. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 15/02/2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Open Land bearing Plot No.179, admeasuring 400 Sq.yards or 334.4 Sq.mtrs, in Sy.No.41 and forming Part of the sanctioned Layout Plan of Sy.Nos.40 to 48, situated at SUPRABHATH ENCLAVE of KOHEDA Village, Hayathnagar Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded by: NORTH:40' feet wide Road, SOUTH : Plot No.311, EAST:Plot No.178, WEST: 33' feet wide Road

(BY ORDER OF COURT)
Sd/- **M/s. DEEKONDA RAVINDER,**
Advocates, Hyd. Counsel for the Plaintiff

**IN THE COURT OF THE HON'BLE PRI.. JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT. AT: HAYATH NAGAR**
O.S. No. 66 OF 2024
Between :
I. Sanghi Jangaiah S/o. Late Sanghi Laxmaiah Aged about 54 years. Occ: Employee. 2. Sanghi Ashok S/o. Late Sanghi Laxmaiah Aged about 52 years, Occ: Pvt. Employee. Both are R/o. H.No.4-7-53(67), Pochamma Basti, Hayathnagar Village and Mandal, R.R District ...Plaintiffs
AND
1. The Tahsildhar. Hayathnagar Mandal, R.R District
2. All Concerned ...Defendants
To.
All Concerned

It is hereby take notice that the plaintiffs herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Sanghi Laxmaiah who was died on 18-12-2017 and Sanghi Laxmamma who was died on 24-11-2023. The said matter is posted to 28-02-2024 for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10:30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

( BY ORDER OF THE COURT)
**BANDI NARESH,** ADVOCATE,
Office At: 4-2-86, Old Road, Hayathnagar, R.R District
Cell: 9985771982

# 6 గ్యారంటీల్లో ఎన్ని అమలు అయ్యాయో.. ప్రజలు గ్రహించాలి : కేటీఆర్



దుండిగల్ మేజర్ న్యూస్ : మార్చి 17తో కాంగ్రెస్ సర్కార్కి వందరోజుల కాలం పూర్తవుతుందని, మరి 6 గ్యారంటీల్లో ఎన్ని అమలు అయ్యాయో.. ప్రజలు గ్రహించాలని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బహదూర్ పల్లి మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజికవర్గం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిధులుగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ తో కలిసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కేటీఆర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానందకు వారి గెలుపునకు కృాఎషి చేసిన కార్యకర్తలకు, అభిమానులకు, అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వ మోస పూరిత హామీలను వివరిస్తూ తెలంగాణ గొంతు పార్లమెంట్ లో వినిపించాలంటే అది గులాబీ జెండాతోనే సాధ్యం అవుతుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, విధి విధానాలు వివరిస్తూ, భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృాఎషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్లు, కో ఆప్షన్ సభ్యులు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నియోజికవర్గం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, వారియర్స్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వండి

## డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు డిమాండ్ పెరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని



ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఇవోల్వ్ ఎంఎంప మూడో వార్షికోత్సవ సంబురాలు




సిటీ క్రైమ్ మేజర్ న్యూస్: జిమ్ బాక్సింగ్ జిమ్నాస్టిక్స్ మరియు మిక్స్ మార్షల్ ఆర్ట్స్ ఒకే చోట శిక్షణ అందిస్తూ నేషనల్ మరియు ఇంటర్నేషనల్ పోటీలకు అభ్యర్థులను సిద్ధం చేస్తూ అతి తక్కువ సమయంలోనే సైనిక్ పురి లో ఎంతగానో పేరు తెచ్చుకున్న ఇవోల్వ్ ఎంఎంఏ గురించి ఎంత చెప్పినా తక్కువే ఎంతోమందికి దీర్ఘకాలిక శారీరక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ఇది బ్రహ్మాస్త్రం అని చెప్పుకోవాలి ఎందుకంటే ఎన్నో లక్షలు ఖర్చు పెట్టినా తక్కువ కానీ కొన్ని దీర్ఘకాలిక సమస్యలకు శారీరక వ్యాయామం చెక్ పెడుతుంది. అనేది అందరికి తెలిసిన విషయం. ఇలాంటి వ్యాయామం వయసుతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరికీ తమదైన శైలిలో శిక్షణ అందిస్తూ 40 ఏళ్ళు పైబడిన వారికీ మోకాళ్ళ నొప్పులను శారీరక సమస్యలను అధిగమించింది ఏఎస్ రావు నగర్ సైనిక్ పురి కరాచీ బేకరీ పై ఉన్న ఇవాల్వ్. ఎంతోమంది ఎం.ఎం.ఏ బాక్సింగ్ అభ్యర్థులను నేషనల్ ఇంటర్నేషనల్ పోటీలకు పంపుతూ ఎన్నో పథకాలు సాధించింది. శనివారం రోజున సాయంత్రం జరిగిన బాక్సింగ్ ఎం. ఎం. ఏ పోటీల్లో విజయాలు సాధించిన వారికి సీనియర్ మాస్టర్ దీక్షిత్ మరియు వరుణ్ పథకాలు అందించారు ఈ సందర్భంగా దీక్షిత్ మాస్టర్





మీడియాతో మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని దేశానికి పేరు తీసుకురావాలని తాము దేశం కోసం ఏదైనా సాధించాలి అనుకునే వారికి ఎల్లప్పుడూ తోడుంటామని యువతకు తెలిపారు. శారీరకంగా ప్రతీ ఒక్కరూ ధృాఎఢంగా ఉండేందుకు వ్యాయామం ఎంతో అవసరం అని తెలిపారు ఈ రోజుల్లో అందరూ బిజీ బిజీగా ఉంటూ తమ శారీరక ధృాఎడత్వాన్ని వదిలేస్తున్నారని తద్వారా అనేక రకాల శారీరక సమస్యల ను ఎదుర్కొంటున్నారని వాటి నుండి ఉపశమనం పొందాలంటే ప్రతి ఒక్కరు గంటసేపు వ్యాయామానికి కేటాయించాలని తెలిపారు.

# వనస్థలిపురం జి.ఎస్.ఆర్ గార్డెన్స్‌లో నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

## వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃరాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి ఆధ్వర్యంలోవనస్థలిపురం డివిజన్ పరిధిలోని జి.ఎస్.ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుందని వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ఉద్యమకారులు, డిఎస్ఆర్ అభిమానులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కేటీఆర్‌ను కలిసిన మస్తాన్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ దేవరింటి మస్తాన్ రెడ్డి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు సమక్షంలో మాజీ మంత్రి కేటీఆర్ కు పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డికి కేటీఆర్ చూసించారు. కూకట్ పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృాఎత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. ఈ సమావేశంలోనే కేటీఆర్ ను ప్రత్యేకంగా కలిసి మాట్లాడినట్లు యూత్ ప్రెసిడెంట్ మస్తాన్ రెడ్డి తెలిపారు.

## 49వ జూనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లిలో కాసాని కృాఎష్ణ ముదిరాజ్, జే.ఎస్ గెహ్లోట్ కబడ్డీ అకాడెమీలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కన్వీనర్ అమీచర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కాసాని వీరేశ్ ముదిరాజ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం కాసాని కౌసల్య ముదిరాజ్ మెమోరియల్ 49వ జూనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ 2023-24 బాలుర, బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఆయా రాష్ట్రాల మధ్య కబడ్డీ పోటీలను అతిథులు వీక్షించి, విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కబడ్డీ ఫెడరేషన్ సభ్యులు, క్రీడాకారులు, కాసాని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్డు పనులను చేపట్టాలి

## అధికారులతో కలిసి సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శనివారం డివిజన్ పరిధిలోని గోపినగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ లోగల సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండుటకై ర్యాంపులను, అరువులను తొలగించాలని సూచించారు. రోడ్డు పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృాఎద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని ఆయన స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు కేఎన్ రాములు, దాకయ్య గౌడ్, లీలానంద్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, మహేందర్ సింగ్, నర్సింహా, దస్తగిర్, షైక్ రజాక్, నర్సింహా, సురేష్, గఫుర్, రియాజ్, ఉపేందర్, ముసలయ్య, రేణు, సాయి, సర్వేష్, మహిళా నాయకురాళ్లు దివ్య, నిరూప తదితరులు పాల్గొన్నారు.

# "సూర్య" క్యాలండర్‌ను ఆవిష్కరించిన జియోజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను జియోలాజీకల్ సర్వే ఆఫ్ ఇండియా ఏస్సీ,ఏస్టీ ఏంప్లాయిాస్ వెల్ఫేర్ అసోసియేషన సౌదర్న్ రీజియన్ ఛైర్మన్ ఆదర్ల మహేష్,సెక్రెటరి మధిర సత్యనారాయణలు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బి. లింగ్యా,కిశోర్‌కుమార్, బి.కె. అమర్‌నాథ్,బి. ఆనంద్‌కుమార్,ఏ.మేఘరాజ్, ఏ. శివ శంకర్,డి. దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# 21నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

## హెల్త్ కమిషనర్ కర్ణన్‌కు వినతి



హిమాయత్ నగర్ ,.మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ఎం) స్కీం లో పనిచేస్తున్న దాదావు 17వేల మంది కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్ హెచ్ ఎం నాయకులు బాలసుబ్రమణ్యం, రామ రాకేష్ ఖన్నా మాట్లాడుతూ... దాదావు 17వేల మంది ఉద్యోగులు కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ పద్ధతిలో గత 23 ఏళ్లగా పనిచేస్తున్నారని అన్నారు. వీరందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని అన్నారు జీవో నెంబర్ 510 ద్వారా వీరికి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన చెందారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి వీరికి కూడా బేసిక్ వేతనం చెల్లించాల్సి ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వారు వాపోయారు. ఎన్ హెచ్ ఎం స్కీములో పనిచేస్తున్న డాక్టర్లను రెగ్యులరైజ్ చేసినట్లుగానే ,తమని కూడా క్రమబద్ధీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, వసుంధర, అనిత, శ్రీలత, రాజు ,ప్రదీప్ కుమార్, శ్రీనివాస్ ,నాగార్జున, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలంటూ కోటి సంతకాల సేకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం గోవును రాష్ట్రీయ మాతగా ప్రకటించాలంటూ తెలంగాణ బజరంగ్ సేనా ఆధ్వర్యంలో శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈమేరకు కోఠిలోని ఆంధ్రా బ్యాంక్ చౌరస్తావద్ద తెలంగాణ బజరంగ్ సేనా సంస్థ అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా గోవులకు పూజలు నిర్వహించి, గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలంటూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి అయిన వెంటనే వీటిని భారత ప్రధాని నరేంద్రమోడికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమ డిమాండ్లను నెరవేర్చే వారికే తమ ఉధ్యమం ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోసేనా ప్రతినిధులు ఎస్.రజినీ,సుమిత్ రాఠి, సూర్య శుక్లా,మనోజ్, కాజల్,శ్రీనివాస్,అభియాన్ తివారీ,సునీల్ అగర్వాల్,రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాదయాత్ర చేసి అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఎలాంటి సమస్యలు నెలకొన్న తమ దృాఎష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్, కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా శ్రీరామ్ నగర్ కాలనీ, సాయిప్రియ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ లైన్లను శనివారం ఎమ్మెల్యే బి లక్ష్మా రెడ్డి తో కలిసి డివిజన్ కార్పొరేటర్ . స్వర్ణ రాజ్ శివమణి అండర్ డ్రైనేజ్ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉన్న పనులపై దృాఎష్టి సాధించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు కాలనీ సభ్యులు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నుంచి నిధులు మంజూరు చేసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు, కమ్యూనిటీ హాల్, పార్కులు, శ్మశాన వాటిక, వీధి దీపాల ఆట స్థలం, నీటి వసతికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలు. ఈ కార్యక్రమంలో ఎఈ రోహిత్ గారు,డివిజన్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలకు ఉజ్వల భవిష్యత్‌ను తీర్చి దిద్దడములో స్కూల్ యాజమాన్యం ప్రముఖ పాత్ర వహించాలి




కాప్రా మేజర్ న్యూస్ : నాగరం లోని రైసింగ్ బర్డ్స్ ప్లే స్కూల్ లో జరుగుతున్న కమ్యూనిటీ హెల్పేర్స్ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ చిన్న పిల్లలను వారిని ఆలనా పాలన , విద్యా బుద్ధులతో పాటు ఆట పాటలు నేర్పించడటం పిల్లల ఎదుగుదలకు తోడ్పాటు అందించి ఉన్నతంగా తీర్చిదిద్దడములో పాఠశాల యాజమాన్యం ప్రముఖ పాత్ర వహించాల ని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైసింగ్ బర్డ్స్ కార్పొస్పాండెంట్ మంజుల దేవి ,పార్టీ నాయకులు నాగిల్లా బాల్ రెడ్డి , కనకరాజ్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ , వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెసోనెన్స్‌లో ఘనంగా రెసో దర్పణ్ వేడుకలు





హైదరాబాద్, ఫిబ్రవరి 3, 2024: రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక వేడుకలను పటాన్చెరువులోని రెసోనెన్స్ గురుకుల క్యాంపస్లో 'రెసో దర్పణ్ థీమ్తో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ విచ్చేశారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ–జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ + అడ్వాన్స్డ్), ఇంజినీరింగ్/మెడికల్/కామర్స్/లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉంది. ఈ వేడుకలకు డీఈవో ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్చెరువు ఎంఈవో పీపీ రాథోడ్, భానూర్ పీఎస్ ఎస్ హెచ్ వో రవీందర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా అభిజ్ఞ మిస్ పర్ఫెక్ట్ మూవీ టీమ్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అకడమిక్, హోలిస్టిక్ ఎడ్యుకేషన్లో ఒక వెలుగు వెలిగిందన్నారు. సంస్కృతి, క్రీడలు, వివిధ పాఠ్యేతర కార్యకలాపాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మా నిబద్ధత పాఠ్య పుస్తకాలను మించి ఉందన్నారు. చిన్నదైనా పెద్దదైనా ప్రతి విజయాన్ని జరుపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గైడెన్స్ అనేది తరగతి గదికి మించి అందించాలన్నదే లక్ష్యమన్నారు. రెసోనెన్స్ లో అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వీరు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తారన్నారు. ప్రతి విద్యార్థి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా ప్రోత్సహిస్తారని చెప్పారు. అచంచలమైన నిబద్ధతే మా విజయానికి మూలస్తంభం అన్నారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో ప్రేరణ, సంరక్షణ అనేవి కేవలం పదాలు మాత్రమే కాదని, అవి మా విధానంలో అంతర్భాగాలని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగతంగా కూడా ఎదగడానికి ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. అకడమిక్, క్రీడలు, ఇతర కార్యకలాపాలు, ఆదర్శప్రాయమైన ప్రదర్శనల వరకు ప్రతి విజయం మా విద్యార్థుల కృషి, అంకితభావానికి నిదర్శనమన్నారు. అకడమిక్ జీవితంలోని కష్టాలలో కూడా పాఠశాల గుర్తుండిపోయేలా చేసే ఆహ్లాదకరమైన క్షణాలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తామన్నారు. తమ పిల్లల చదువులు మాకు అప్పగించి, మాతో భాగస్వాములైన తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులను కూడా ప్రశంసించారు. వీరిలో ప్రతి ఒక్కరూ మా అసాధారణ కథలో అంతర్భాగం అన్నారు. ఈ సంతోషకరమైన వేడుకను, రెసో దర్పణ్ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళదామన్నారు. ఉజ్వల భవిష్యత్తును సృష్టిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాసకుల కుటుంబాలతో సహా 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. **రెసోనెన్స్ హైదరాబాద్ గురించి :** గత ఇరవై సంవత్సరాలుగా ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్లకు దేశంలో ప్రసిద్ధి చెందిన ఇనిస్టిట్యూట్ రెసోనెన్స్. ఇటీవల సంవత్సరాలలో హైదరాబాద్లోకి ప్రవేశించింది. భారతదేశంలో వేలాది మంది ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చింది. రెసోనెన్స్ కోటా తన 20 ఏళ్ల విజయ పరంపరను హైదరాబాద్కు తీసుకువచ్చింది. రెసోనెన్స్ హైదరాబాద్ డైరెక్టర్ పూర్ణచంద్రరావుచే నిర్వహించబడుతున్న ఒక గౌరవప్రదమైన సంస్థ. ఇది అత్యుత్తమ స్టడీ మెటీరి



యల్ని అందిస్తుంది. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు కోటాలోని అత్యుత్తమ అధ్యాపకులను కలిగి ఉన్నందుకు రెసోనెన్స్ గర్విస్తుంది. బాగా పరిశోధించిన సిలబస్, బోధనా పద్ధతులతో పాటు విద్యార్థులు అకడమిక్స్లో రాణించడమే కాకుండా జీవితానికి కూడా సిద్ధంగా ఉన్నారని నిర్ధారించడానికి విద్యార్థులకు మార్గదర్శకత్వ కార్యక్రమాన్ని కూడా అందిస్తుంది.హైదరాబాద్లోని మాదాపూర్, తార్నాక, వెస్ట్–మారేడ్పల్లి, దుండిగల్, మేడ్చల్, కూకట్పల్లి ఈ ఆరు ప్రాంతాలలో తొమ్మిది క్యాంపస్లు కలవు. డే స్కాలర్ కూడా కలదు. బాలికలు, అబ్బాయిలకు హాస్టల్ సౌకర్యం కూడా ఉంది. గత 20 ఏళ్లలో 46,000 పైగా రెసోనెన్స్ విద్యార్థులు ఐఐటీ, 2,50,000 పైగా రెసోనెన్స్ విద్యార్థులు ఎన్ఐటీలకు అర్హత సాధించారు. గత పదేళ్ళలో 17000 పైగా రెసోనెన్స్ విద్యార్థులు మెడికల్ సీట్లకు అర్హత సాధించారు. కోవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ గత మూడు విద్యా సంవత్సరాల్లో రెసోనెన్స్ హైదరాబాద్ వరుసగా జేఈఈ మెయిన్లో 75 శాతం విజయం సాధించింది.

# కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు మళ్ళీ దగానే



ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్ – కేంద్ర ప్రభుత్వం పదవసారి పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో బీసీలకు మళ్ళీ అన్యాయమే జరిగిందని బడ్జెట్ చూస్తే బడ్జెట్ బారెడు బీసీలకు మూరెడు అన్న చందంగా కేటాయింపులు చేశారని గత 9 సంవత్సరాలుగా బీసీలకు కేంద్రం మళ్లీ మళ్లీ బడ్జెట్ లొ అన్యాయం చేస్తూ ఈరోజు మరో మారు దగా చేసిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు నేడు హైదరాబాదులోని రవీంద్రభారతి లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందార గణేష్ చారి ఆధ్వర్యంలో ఈనెల 8 9 తేదీలలో ఢిల్లీలో జరిగే బీసీల సమరభేరికి సంబంధించిన పోస్టర్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి బీసీ ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నప్పటికీ బీసీలకు కేటాయింపుల్లో ప్రతి ఆర్థిక సంవత్సరం మొండి చేయి చుపిస్తున్నారని 45 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో బీసీలకు న్యాయంగా 25 లక్షల కోట్లు కేటాయించాలని కానీ కేవలం రెండు వేల కోట్లు కేటాయించి బీసీలకు ఎంగిలి మెతుకుల వలె విదిల్ చాలా విదిల్చారని ఆయన మండిపడ్డారు అలాగే ఇది బీసీలకు పూర్తిగా అవమానకరమని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం చేసిన 100 లక్షల కోట్ల అప్పులలో బీసీలకు 50 లక్షల కోట్ల అప్పు భారం కానుందని కేంద్ర ప్రభుత్వానికి వస్తున్నా పన్నుల రాబడిలో బీసీలే 60 శాతం చెల్లిస్తున్నారని కానీ కేటాయింపుల్లో మాత్రం 0.0. అర% కూడా బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుమాలిన చర్యని ఆయన అన్నారు ప్రధాని ప్రతి సందర్భంలో అఖండ భారత్, స్వర్ణ భారత్ అని పెద్ద పెద్ద మాటలు చెప్తున్నారని దేశంలోని 60 శాతం ఉన్న 70 కోట్ల మంది బీసీలను అభివృద్ధి చేయకుండా అఖండ భారత్ స్వర్ణ భారత్ ఎలా తయారవుతాయని ఆయన ప్రశ్నించారు బీసీలు అభివృద్ధి భారతదేశ అభివృద్ధి అని గ్రహించాలన్నారు ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని లేనిపక్షంలో బీసీల తడాఖా కేంద్ర ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారుబీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగలను చేపట్టాలని బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని బీసీ రిజర్వేషన్లు జనాభా దామసా ప్రకారం 50% పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈనెల 8 9వ తేదీలలో ఢిల్లీలో చేపట్టే బీసీల ఆందోళనకు పార్టీలకతీతంగా బీసీ కుల కులాలు పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు ఐలి వెంకన్న గౌడ్, సిద్ధాంతం శ్యామల, ఉదారం నరసింహ చారి, మీనా తదితరులు పాల్గొన్నారు..

# బిసి కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తేవాలి

## ప్రజా తెలంగాణ ఆధ్వర్యంలో బీసీ కుల గణనపై మేధో మధన సదస్సు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో, తక్షణమే రాష్ట్ర అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ప్రజా తెలంగాణ కన్వీనర్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన పై మేధో మధన సదస్సు బషీర్ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ..సమగ్ర సర్వే చేయడానికి కావలసిన పూర్తి సమాచారాన్ని అన్ని కులాల భాగస్వామ్యం అయ్యేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే నూతన కమిటీకి అందజేయాలి. బీజేపీ బీసీలను తక్కువగా చూపిస్తుందని, మనం దానికి తక్కువ కాదు అనే భావజాలంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, మనకు కావాల్సిన రాజకీయ పరిపాలన స్థానిక సంస్థల్లో వాటాను సాధించుకోవాల్సిన అవసరం ఉందని, బీసీ అనే పదం లేదు కాబట్టి క్యాస్ట్ సెన్సెస్ బయటికి రాలేదని తెలిపారు.రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ.. బీజేపీ హిందుత్వం ముసుగులో అగ్రకుల భావజాలంతో దేశంలో ఉన్న అత్యధిక జనాభా గల బీసీలను ఎదగకుండా అణచివేస్తుంది. ఇది కులగణన ఒకటే కాదు.. కుటుంబాలకు సంబంధించిన సమగ్రమైన వివరాలు సర్వే చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో ఆగస్టు 8న సమగ్ర కుటుంబ సర్వే కేవలం భావోద్వేగం కోసం చేసింది మాత్రమే దానికి ఎలాంటి సాంకేతికత లేకుండా గత ప్రభుత్వం చేసిందన్నారు. ఈ సమగ్రమైన వివరాల సేకరించి అన్ని కులాల స్థితిగతులు తెలుసుకొని సమాన అవకాశాలు కల్పించేందుకు ఈ నివేదిక దోహదపడుతుంది. ఈ సర్వేలో విద్యా, ఉద్యోగం తదితర విషయాల్లో క్షుణ్ణంగా అధ్యయం చేయాలని, నిజాయితీగా అధ్యాయనం సోషల్ ఎకనామిక్ సర్వే ఏ రకంగా చేశారో, ఇక్కడ కూడా అదే విధంగా చేయాలని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ సింహాద్రి, దేవల్ల సమ్మయ్య, ప్రొఫెసర్ సుదర్శన్, బివి. మురళి మనోహర్, కాల్వ మల్లయ్య, పృథ్వి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రొ. కోదండరాం ఎమ్మెల్సీ పదవిని అడ్డుకునే కుట్రలను బీఆర్ఎస్ మానుకోవాలి

## తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి రాకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటని తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి చైర్మన్ డాక్టర్ ఎం. భాగయ్య అన్నారు. శనివారం బౌద్ధనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని కేటాయిస్తే దాన్ని బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. ఇలాగే టీఆర్ఎస్ శ్రేణులు వ్యవహరిస్తే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పదవుల కోసం కాకుండా ప్రజల పక్షాన నిలిచే కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి రాకుండా కుట్రపూనుతున్న బీఆర్ఎస్ నేతలను రాష్ట్ర ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి ఫౌండర్ గుండ యాదగిరి, పాండు గౌడ్, శంకరయ్య, వీరస్వామి, జనార్ధన్ రెడ్డి, సాయిబాబు, సత్యనారాయణ, గణేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అపోలో క్యాన్సర్ ఆసుపత్రిలో 'విక్టరీ బెల్' ప్రారంభం

## - క్యాన్సర్‌పై విజయానికి సూచిక




హైదరాబాద్, 3 ఫిబ్రవరి 2024: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అపోలో క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'విక్టరీ బెల్' ను రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డీ శ్రీధర్ బాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగులు అధైర్యపడకూడదన్నారు. ఆత్మవిశ్వాసమే కొండంత బలమని తెలిపారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విక్టరీ బెల్ ను ఆవిష్కరించడం ఒక ముఖ్యమైన ఘట్టం అన్నారు. ఇది ఆసుపత్రిలోని ఆంకాలజీ యూనిట్లలో జరిగిన పోరాటాలకే కాకుండా ప్రతి క్యాన్సర్ రోగి ప్రయాణాన్ని నిర్వచిస్తుందన్నారు. విజయం, పట్టుదల స్ఫూర్తికి ప్రతీక అన్నారు. ప్రతికూల పరిస్థితులపై ప్రబలమైన మానవ స్ఫూర్తికి శక్తివంతమైన నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డిమాట్లాడుతూ విజయ గంట నుంచి వచ్చే శబ్దం క్యాన్సర్ ను జయించిన వ్యక్తి ముఖ్యమైన విజయాన్ని సూచిస్తుందన్నారు. ఇది వారికి వారి ప్రియమైన వారికి చిరస్మరణీయమైన క్షణాలను అందిస్తుందన్నారు. శ్రావ్యమైన రింగింగ్ సౌండ్ చికిత్సలో ఉన్నవారిలో ఆశను పదిలపరుస్తుందని తెలిపారు. క్యాన్సర్ చికిత్సను పూర్తి చేసుకున్న రోగులు విక్టరీ బెల్ మోగించే అవకాశం ఉందన్నారు. ఇది వ్యక్తిగత విజయాన్ని ప్రతిధ్వనిస్తుందన్నారు. ఇతరులకు ఎంతో స్ఫూర్తివంతంగా ఉంటుందన్నారు. ప్రతీ క్యాన్సర్ రోగి విజయం వెనుక ధైర్యం, ఆశ, బలంతో కూడిన కథ ఉంటుందన్నారు. ఇది శక్తివంతమైన రిమైండర్‌గా పని చేస్తుందన్నారు. ఇది క్యాన్సర్ సంరక్షణలో పురోగతితో పాటు సమగ్ర విధానం ప్రాముఖ్యతను నొక్కి చెప్పుందన్నారు. వైద్య ప్రక్రియలో భావోద్వేగం, మానసిక అంశాలను గుర్తించడం ముఖ్యమన్నారు. అపోలో క్యాన్సర్ హాస్పిటల్ కారిడార్ లో విక్టరీ బెల్ ప్రతిధ్వనిస్తుండగా.. సవాలుతో కూడిన ముగింపు అధ్యాయాన్ని సూచిస్తుందన్నారు. ఆశావాదంతో నిండిన సరికొత్త జీవితం, క్యాన్సర్ రహిత భవిష్యత్తును తెలియజేస్తుందని తెలిపారు.ఇది ప్రపంచ స్థాయి వైద్య సంరక్షణ అందిస్తుందన్నారు. క్యాన్సర్ ప్రయాణంలో ఈ విజయాలను పెద్దది, చిన్నది అనే తేడా లేకుండా జరువుకునే వాతావరణాన్ని సృష్టించేందుకు అపోలో నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య నిపుణులు, రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఆర్‌ఎస్‌ఎస్ గ్రౌండ్స్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

## కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్న గద్దె విజయ్‌నేత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆర్.ఎస్.ఎస్ గ్రౌండ్స్ ప్రశాంతి నిలయంలో ఫిబ్రవరి 4వ తేదీన సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఉచిత మెఘా హెల్త్ క్యాంప్ నిర్వహించతలపెట్టారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎన్జీఓస్‌కాలనీలోని ఆర్ఎస్ఎస్ గ్రౌండ్ ప్రశాంతి నిలయంలో మలక్‌పేట యశోద ఆసుపత్రి వారి సహకారంతో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత తెలిపారు. కార్యక్రమానికి ధనలక్ష్మి బ్రైట్ లైట్స్ సోషల్ యాక్టివిటీస్ కల్చర్ ఈవెంట్, భారత్ సేవా సకార్ పురం బిఎస్ఎఫ్, రెడీ టు సర్వ్ ఫౌండేషన్, రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీఓస్‌కాలనీ వారి సహకారంతో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్త్ క్యాంప్‌లో గైనకాలజీ వైద్య నిపుణులు, తఆర్థోపెడిక్, కంటి వైద్య నిపుణులు, జనరల్ ఫిజిషియన్, చర్మవ్యాధి నిపుణులు, దంత వైద్య నిపుణులు, గెండె సంబంధిత వ్యాధి నిపుణులు పాల్గొంటారని విజయ్‌నేత తెలిపారరు. క్యాంప్‌లో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత తెలియజేశారు.



## తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నూతన కమిటి ఎన్నిక

### అధ్యక్షులుగా దుర్గం శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులుగా డా. గంధం శాంతికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికయింది. నూతన అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ చేతుల మీదుగా సచివాలయ ప్రాంగణంలో యూనియన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా దుర్గం శ్రీనివాష్‌తో పాటు ప్రధాన కార్యదర్శిగా నూకం బిక్షపతి, అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ గంధం శాంతికుమార్‌గౌడ్, వ ర్కింగ్ ప్రసిడెంట్‌గా మహ్మద్ రఫీఉద్దీన్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సమక్షంలో వివిధ రాజకీయ ప్రతినిధులకు తెలంగాణ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల గురించి విన్నవించడం జరిగిందని ప్రతినిధులు తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలు తీసుకెళ్లడం జరుగుతుందని వాటికి పరిష్కారం దిశగా కార్యాచరణ రూపొందించాల్సిందిగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు, బొంకటి, సుభాష్, ఉపాధ్యక్షులు నర్సింహులు, వెంకట్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నగర సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగేలా పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బందినీ బదిలీ చేసిన సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాన్ని హర్షిస్తున్నామని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కుమార్ చౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పంజాగుట్టలోని వైయస్సార్ విగ్రహం వద్ద నగర సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ చౌదరి మాట్లాడుతూ... స్టేషన్లోని సీఐ, ఎస్ఐలతో సహా మొత్తం 80 మంది అధికారులను బదిలీ చేసి, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సంచలనమైన నిర్ణయాన్ని ప్రకటించడం యావత్ తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అక్రమార్కులకు అండగా నిలవాలనుకునే పోలీస్ అధికారులకు ఈ సంఘటన చెంపపెట్టు లాంటిదని వెల్లడించారు. న్యాయ వ్యవస్థ పై నగర ప్రజలకు నమ్మకాన్ని కల్పించిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి తామంతా అభినందనలు తెలువుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుమోని శ్రీశైలం యాదవ్, కమలేష్, మండడి శ్రీనివాస్ రెడ్డి, గోపాలకృాఎష్ణ చౌదరి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృాఎహా నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి, సీనియర్ నాయకులు మూకయ్య, భాషిపాక యాదగిరి, డాన్ వెంకటేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది




**ప్రతిభ** బి.నిశాంత్ 8వ తరగతి కేంద్రీయ విద్యాలయం పికెట్‌లో చదువుతున్నాడు.తనప్రతిభకు స్కౌట్,గైడ్స్ ఎక్జామ్ సర్టిఫికేట్ ను సాధించాడు.కే.సూర్యనారాయణ ఉపాధ్యాయుడు బి.నిశాంత్‌ను అభినందించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యం తో, జి.పి ఎల్. మీడియా, హైదరాబాద్ సంస్థ వార్షికోత్సవ వేడుకలు భారత్ వికాస్ పరిషత్, కుకట్పల్లి నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ రామాంజనేయ యుద్ధం పౌరాణిక పద్య నాటకం ప్రదర్శింపబడింది. శ్రీరామునిగా నంది, బళ్లారి రాఘవ అవార్డుల గ్రహీత సాయిలక్ష్మీ చాగంటి, ఆంజనేయునిగా, తెలంగాణ కళారత్న గా సుప్రసిద్దులైన జి. మనిపాల్ రెడ్డి అద్భుత నటనను ప్రదర్శించి ప్రేక్షకులను సమ్మోహనపరిచారు. ఇతర ముఖ్యభూమికలను పేరు పొందిన కళాకారులు పోషించారు. ఈ నాటకానికి సంగీతం డా. నామా చంద్రబాబు నాయుడు అందించగా, డోలక్ పై బ్రహ్మం, సహకారాన్నందించారు. ఆహార్యం. బి. పరమేశ్వర్ సమాకుర్చగా, రంగాలంకరణ, రంగోద్దీపన రఘు అందించారు.

## ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ అలీ షబ్బీర్‌ను సత్కరించిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ఏస్సీ,ఏస్టీ, బి.సి.,మైనార్టీ ప్రభుత్వ సలహాదారులుగా మహ్మద్ షబ్బీర్ అలీ నియమితులైన సందర్భంగా ఆయననుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ వర్గానికి న్యాయంచేసే ఏకైక వ్యక్తి మహ్మద్ అలీ షబ్బీర్‌గారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత నిజాముద్దీన్,మిత్రులు ఉస్మాని అలీ, మహ్మద్ జమాల్,రామకృష్ణారెడ్డి,రోహిత్ పాల్గొన్నారు.

సూర్య



# అక్షర అంతర్జాతీయ పాఠశాల వార్షిక మహోత్సవ సంబరాలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి అక్షరఅంతర్జాతీయ పాఠశాల కూకట్ పల్లి శాఖ ఆవరణమునందు వార్షిక మహోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాఠశాల ప్రాంగణమంతా కన్నుల పండుగ, చూడముచ్చటగా అలరారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అతిపిన్న వయసులోనే అర్జున అవార్డు గ్రహీత ఇండియన్ ఎయిర్ ఫిస్టల్ షూటర్ ఈషా సింగ్ , పాఠశాల చైర్మన్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ అరిశన పల్లి జగన్మోహన్ రావు పాఠశాల సిఈఓ అరిశనపల్లి మదనమోహన్ రావు ,ఫైనాన్స్ డైరెక్టర్ రామారావు విచ్చేసి, కార్యక్రమమునకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈషా సింగ్ మాట్లాడుతూ విద్యార్థి దశ మహోన్నతమైన కీర్తి శిఖరాలు అందుకోవడానికి మొదటి సోపానం అవుతుందనీ అన్నారు.

విద్యతో పాటు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవాలు, లలిత కళలు, అలవర్చుకోవడం ముఖ్యం అని అన్నారు. జాతి జాగృాఎతం కావాలంటే పాఠశాల ప్రథమ పాత్ర పోషిస్తుందని, అలాంటి ఆశయాలు కలిగి యున్న పాఠశాల ను విద్యార్థులకు అందించుటకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అన్వేషణ చేసి అందులో తరఫీదు ఇప్పించుట అవసరమని ఉద్ఘాటించారు. అలాంటి మహోన్నత ఆశయాలు కలిగి యున్నపాఠశాల అక్షర పాఠశాల అని, ఆపాఠశాల యాజమాన్యం మహోన్నత దృాఎక్పథం కలిగి ఉన్నారని అన్నారు. జగన్మోహన్ రావు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ చెర్మన్ గా ఎన్నుకోబడ్డారని తెలియ జేశారు .తదనంతరం అర్శనపల్లి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ అక్షరా పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి అనువైన నిర్ణయాలు తీసుకొంటుందని, అందుకు అవసరం వచ్చిన సలహాలు సూచనలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి, ప్రతిభావంతుల నుండి స్వీకరించి అవి అమలుపరుస్తుందని తెలిపారు. ఆనంతరం ప్రధానోపాధ్యాయిని వత్సవాయి హైమావతి పాఠశాల విధి విధానలు వివరిస్తూ, విద్యార్థుల అభివృాఎద్ధి, అభ్యున్నతికి, పాటుపడుతున్నామని వారు అన్ని విధాల, బయట ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి అవసరమొచ్చిన ఏశాట్, ఎంవోయి వంటి పోటీ పరిక్షలను నిర్వహించుటలో శాయ శక్తుల ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తి, సాంఘిక, సినీ సాహిత్యాలతో పాటు, వీర పాండ్య కట్ట బ్రాహ్మన్న వంటి, దేశభక్తుల త్యాగాలను తెలియ చేసే అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు .

# 60 రోజుల్లోనే రుజువైంది



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ కష్టాలు తప్పవని ఎన్నికల సమయంలో తాము చెప్పిన విషయం కేవలం 60 రోజుల్లోనే రుజువైందంటూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్కాజ్గిరి పార్లమెంటరీ సమావేశం అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూరారం డివిజన్ షాపూర్ నగర్ మార్కెట్లో ఆకస్మికంగా పర్యటించి వ్యాపారులతో మాట్లాడుతూ సాధక బాధకాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు బజార్లోని కూరగాయలు, జువెలరీ, ఫ్యాన్సి డ్రెస్ షాపులలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు తరచూ కరెంటు కోతలతో, మంచినీటి సమస్యతో ఉక్కిరబిక్కిరి అవుతున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన బిఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో తిరిగి గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలి

### - వేణుగోపాలస్వామి గాంధీ భవన్ అధికారులకు దరఖాస్తు



బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంటు స్థానాన్ని తనకు కేటాయించాలంటూ కాంగ్రెస్ నేత, సీఏ వేణుగోపాల స్వామి శనివారం గాంధీభవన్ అధికారులకు దరఖాస్తును అందజేశారు. ప్రజా సేవ చేసుకునేందుకు అవకాశం కల్పించాలంటూ సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని నియోజక వర్గాల్లో తాను చేసిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన పలు కార్యక్రమాలను దరఖాస్తులో పొందుపర్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానంతో పాటు తెలంగాణలోని అన్ని పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థాన్ని భారీ మెజార్టీతో గెలుస్తామని ఆయన అన్నారు. సీఎం రేవంతడ్డి నాయకత్వంలో గడిచిన రెండు నెలల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయని ప్రభుత్వ వ్యవస్థల ప్రక్షాళన, ప్రజాపాలన, ప్రజావాణి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుండటం వల్ల మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు...

# నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి

## మియాపూర్ ప్రశాంత్ నగర్‌లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్



మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృాఎష్టికి తీసుకువెల్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో కాలనీలో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు అనంతరం కాలనీలో ఉన్న సమస్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసేందుకు కృాఎషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృాఎషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కా రం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీలో అభివృాఎధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృాఎషి చేస్తామని వి.జగదీశ్వర గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇలియస్ షరీఫ్, వీరేందర్ గౌడ్,నల్ల సంజీవ రెడ్డి,రఘునందన్ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,కృాఎష్ణ ముదిరాజ్,ప్రభాకర్ రెడ్డి, సాంబశివరావు, సయ్యద్ తహెర్ హుస్సేన్,సుదర్శన్, సంగారెడ్డి,అశోక్,మురళి,కృాఎష్ణమూర్తి,కొఠారి వెంకట్,రవి, అసిఫ్,నరేందర్ ముదిరాజ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## వయోవృద్ధుల కార్యక్రమాలకు సహాయ సహకారాలందిస్తా : ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: వయోవృద్ధులు నిర్వహించే కార్యక్రమాలకు అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు అందిస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. జనవరి 26 సందర్భంగా మోడల్ కాలనీ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఆయన శనివారం సనత్ నగర్‌లోని మోడల్ కాలనీ పార్క్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్టిఫికెట్‌లు, మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వయసును సైతం మరిచి సమాజానికి ఏదో సేవ చేయాలనే తలంపుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం, వయో వృద్ధులను ఒక చోటకు చేర్చి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. మీరు చేస్తున్న కార్యక్రమాలు ఎంతోమందికి స్పూర్తిదాయకంగా నిలుస్తాయని చెప్పారు. ఇప్పటి వరకు సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక కార్యక్రమాలకు తనవంతు చేయూతను అందించానని, మోడల్ కాలనీ సీనియర్ సిటిజన్స్ నిర్వహించే కార్యక్రమాలలో కూడా తాను భాగస్వామిని అవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, మోడల్ కాలనీ అధ్యక్షులు కొండల్ రావు, సాయి, కృష్ణారెడ్డి, ప్రసాద్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్‌ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి

● అసెంబ్లీ ఎన్నికల కోడ్ వలన 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ కమిటీల ఏర్పాటు, బల్దియా జనరల్ బాడీ మీటింగ్‌పై చర్చ ● ఎన్నికల కోడ్ రాకముందే బల్దియా బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు మార్గం సుగమం చేయాలని వినతి ● మేయర్ విజయలక్ష్మి తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని అంశాల పైన అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ●వెంటనే జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్‌తో ఫోన్‌లో మాట్లాడిన సిఎం రేవంత్ ● పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న సీఎంను కలవడంలో ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదు అని స్పష్టం చేసిన మేయర్



హైదరాబాద్ మెగా న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ కమిటీల ఏర్పాటు, జనరల్ బాడీ మీటింగ్, జిహెచ్ఎంసి బడ్జెట్ ప్రవేశపెట్టడం వంటి అంశాల పైన ప్రభుత్వం వెంటనే ప్రభుత్వపరమైన చర్యలు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి కోరారు. ప్రత్యేకంగా పురపాల శాఖ మంత్రి లేకపోవడం, ఆ శాఖకు బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో మరింత చొరవ చూపాలని ఆమె కోరారు. ఈరోజు ముఖ్యమంత్రి నివాసంలో మేయర్ రేవంత్ రెడ్డిని కలిశారు. రాష్ట్రానికే అత్యంత కీలకమైన ఆర్థిక ఇంజన్ హైదరాబాద్ నగరం పరిపాలనకు ఎన్నికల కోడ్ వలన కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకువచ్చారు. నవంబర్లో అమలులోకి వచ్చిన ఎన్నికల నియమావళి స్టాండింగ్ కమిటీ కి అడ్డంకిగా మారిందన్నారు. దీంతోపాటు ఆగస్టులో జరగవలసిన జిహెచ్ఎంసి జనరల్ బాడీ సమావేశం కూడా ఇంకా పెండింగ్లో ఉంది అన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కి పలుసార్లు ఆదేశాలు జారీ చేశామని, అయితే ఈ అంశంలో ప్రభుత్వ సూచనల కోసం ఎదురుచూస్తున్నట్లు ఆయన తెలిపారు అన్నారు. దీంతో ఈ అంశం లో కలుగజేసుకొని వెంటనే జిహెచ్ఎంసి పరిపాలన సజావుగా సాగడంతో పాటు, రాష్ట్ర రాజధాని కి అత్యంత కీలకమైన జిహెచ్ఎంసి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి మార్గం సుగమం అయ్యేలా జనరల్ బాడీ సమావేశాన్ని నేరుగా నిర్వహించేలా జిహెచ్ఎంసి కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయాలని గద్వాల విజయలక్ష్మి కోరారు. మరోసారి పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున ఈ అంశంలో వేగంగా స్పందించాలని ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల కోడ్ వలన నగరంలో తమ తమ డివిజన్లో అభివృాఎద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధుల కేటాయింపు వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ల నుంచి స్టాండింగ్ కౌన్సిల్ కమిటీల ఏర్పాటుకు తీవ్రమైన ఒత్తిడి ఉందన్నారు. ఒకవేళ పార్లమెంట్ ఎన్నికల కోడ్ మరోసారి అమరులకు వస్తే బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకోవడం మరింత ఆలస్యం అవుతుందన్నారు. మేయర్ విజయలక్ష్మి తన దృాఎష్టికి తీసుకువచ్చిన అన్ని అంశాల పైన అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ తో ఫోన్లో మాట్లాడారు. ఈ అంశం పైన తీసుకోవాల్సిన చర్యలన్నింటిని వెంటనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే తాను ముఖ్యమంత్రిని కలిసిన అంశం పైన కొంతమంది అనుమానాలు వ్యక్తం చేస్తున్న అంశం తన దృాఎష్టికి వచ్చిందని మేయర్ విజయలక్ష్మి అన్నారు. కేవలం పరిపాలనాపరమైన అంశాలు, మునిసిపల్ శాఖకు బాధ్యత వహిస్తున్నది ముఖ్యమంత్రి కావడం, అన్నిటికన్నా ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే జిహెచ్ఎంసి బడ్జెట్ని ఆమోదింప చేసుకోవాలన్న సదుద్దేశంతోనే ఈరోజు ముఖ్యమంత్రిని కలిసినట్లు తెలిపారు. దీనికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యము లేదని, భారత రాష్ట్ర సమితి కార్యకర్తగా, కెసిఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామని ఇందులో ఎవరికి ఏ అనుమానం అవసరం లేదని స్పష్టం చేశారు.

## మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కుల పంపిణీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శనివారం మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయం అయిన దారుస్సాలామ్‌లో ఆసిఫ్‌నగర్ మండలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కులను మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ మండల డిప్యూటీ తహసిల్దార్ సునీల్‌కుమార్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, పార్టీ నేతలు,మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ రేపుతున్న 'సికింద్రాబాద్'

లోక్‌సభ ఎన్నికలకు ప్రధానప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి.ఆశావహులు ప్రధానపార్టీల ముంగిట క్యూకడ్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కిషన్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి గెలుపొంది ఏకంగా కేంద్రమంత్రి అయ్యాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్న వేళ ఇప్పుడు సికింద్రాబాద్ ఉత్కంఠత రేపుతుంది.ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీచేసిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ మళ్ళీ లోక్‌సభ పై గురిపెట్టిన్నట్లుగా వార్తలు వస్తున్నాయి.ముషీరాబాద్, అంబర్‌పేట,ఖైరతాబాద్, జూబ్లీహిల్స్,సనత్‌నగర్,నాంపల్లి,సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుతూ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి.ఈ పరిధిలోని నేతలంతా సికింద్రాబాద్ నియోజకవర్గంపై ఆశపెట్టుకున్నాయి. ఎస్సీనేతలు కూడా ఈ నియోజకవర్గంపై దృష్టిపెట్టిన్నట్లు తెలుస్తుంది. మహిళానేతలు సైతం ఈసారి సికింద్రాబాద్ ఎంపీ ఎన్నికల పరిధిలో ఆశపెట్టుకుంటున్నట్లుగా తెలుస్తుంది.మొత్తంగా సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అత్యంత పోటీకి రంగం సిద్ధమవుతుంది. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

### టోలిచౌకీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు సెఫ్ట్ ఆవేర్ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రోడ్డు సెఫ్ట్ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం టోలిచౌకి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు,పాదాచారులకు ట్రాఫిక్ ఎస్.ఐ.లు,పోలీసులు వారికి తగిన అవగాహన కల్పించారు. ఫుట్‌పాత్ రోడ్లను వెండర్స్ ఏమాత్రం ఆక్రమించవద్దని,రోడ్డు అంతా ట్రాఫిక్ రద్దీ లేకుండా చేయాలన్నదే ట్రాఫిక్ పోలీసు అధికారుల తగిన లక్ష్యమన్నారు.

# కల్లు సొసైటీల పైన ఉద్దేశపూర్వక దాడులు ఆపాలి

● నగరంలో గంజాయి, డ్రగ్ దందాలు కనిపించడం లేదా. ● పాలు, కూరగాయలు సుదూర ప్రాంతాల నుంచి రావడం లేదా.
● కల్లుకు మాత్రమే 50 కిలోమీటర్ల దూర పరిధి ఎందుకు. ● గౌడ సమాజంపై కావాలని చేస్తున్న కుట్రగా భావిస్తున్నాం.
● గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ వెల్లడి.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నగరంలో గల్లీ, గల్లీలో గంజాయి, డ్రగ్ దందాలు విచ్చలవిడిగా జరుగుతున్న ... కేవలం కల్లు సొసైటీల పైన మాత్రమే ఉద్దేశపూర్వకమైన దాడులు జరపడం హేయమైన చర్యగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ అభివర్ణించారు. ఈ మేరకు శనివారం హిమాయత్ నగర్ లోని తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 24 ను సవాల్ చేస్తూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వారు హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేవలం కల్లు గీత వృాఎత్తిదారులు ఆధారపడిన సొసైటీల పైన తమ అక్కసును , కుళ్ళును వెళ్లగక్కడం నీతిమాలిన చర్య అన్నారు. కల్తీ కల్లు పేరిట వేలాది మంది ఆధారపడిన సొసైటీలను నిర్వీర్యం చేయాలని కుట్రతో చేస్తున్న ఆరోపణలు అర్ధరహితం అన్నారు. ప్రతిరోజు నగరానికి ఆహార పదార్థాలు , పాలు, కూరగాయలు .. పేరెన్నిక గన్న సంస్థల పేరుతో తరలి వస్తుంటే వాటిల్లో జరుగుతున్న కల్తీ తమ కండ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వీటికి లేని షరతులు కేవలం కల్లుకు మాత్రమే 50 కిలోమీటర్ల పరిధి ఎందుకని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇది కేవలం ఒక సామాజిక వర్గమైన గౌడ జాతిపై ,కావాలని చేస్తున్న కుట్రగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ భావిస్తుందని స్పష్టం చేశారు. తాము తెలిపిన ఆరోపణల పై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని.. దీనిని కాదని నిరూపించేందుకు సొసైటీలపై బురద జల్లుతున్న సంస్థలు, అధికారులు సిద్ధంగా ఉన్నారా... అని ధ్వజమెత్తారు. సొసైటీలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం ఆపకుంటే, రానున్న రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. త్వరలో తాము గౌడ సంఘాలతో చర్చించి తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని అంబాల నారాయణ గౌడ్ వెల్లడించారు.

## తెలంగాణ అడ్వయిజర్ షబీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు నామ్‌దేవ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షబీర్ అలీ తెలంగాణ అడ్వయిజర్ గా ప్రమాణ స్వీకారం సందర్భంగా పుష్పగుచ్ఛము అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సికింద్రాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాందేవ్.

## యువత క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి :ఉద్యమరి నరసింహారెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువత క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు సాధించాలని ఉద్యమరి నరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం హైదరాబాదులోని బాచుపల్లిలో జరుగుతున్న కాసాని కౌసల్య ముదిరాజ్ మెమోరియల్ 49వ జూనియర్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది ఉద్యమరి నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆమెచ్యర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడె ంట్ కాసాని వీరేష్ ముదిరాజు, కాసాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయి





చందానగర్,మేజర్ న్యూస్ : నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో రూ. 2 లక్షల 50 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన 30 సీసీ కెమెరాలను శనివారం కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ , అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిలతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత గోపాల్ ను ప్రత్యేకంగా అభినందించారు. కాలనీలలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ వాసులు చొరవ తీసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు నాగేశ్వరరావు, రఘు, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, రవీందర్ రావు ,చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జి.వో.317 ప్రకారం బదిలీ అయిన ఉద్యోగులను డిప్యూటేషన్ ఆర్డర్ ఇచ్చి బదిలీ చేయాలి

## –ఉద్యోగుల సంఘం వినతి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన జి.ఓ. నెం.317 ప్రకారం బదిలీ అయిన ఉద్యోగులను వారు కోరుకున్న ప్రాంతాలకు డిప్యూటేషన్ ఆర్డర్ ఇచ్చి,వారిని బదిలీ చేయాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ టి.ఎన్.జి.ఓ. ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సంఘం నేతలు ఎస్.కె. జలాలుద్దీన్,జి.ప్రభాకర్,జి.శ్రీనివాస్, రాఘువేంద్ర,సునీల్, జగదీష్, విక్టర్ పాల్,మూర్తి,రవీందర్రెడ్డి,అజయ్ల బృందంకల్సి ప్రత్యేకంగా వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ టి.కె. శ్రీదేవినికల్సి వినతిపత్రం అందజేశారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి, తనవంతు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంఘంకు చెందిన నూతన సంవత్సరం క్యాలండర్ను కమీషనర్ టి.కె. శ్రీదేవి చేతులమీదుగా ఆవిష్కరించారు.

# భారత దేశంలో బెస్ట్ పేషెంట్ సెంట్రిక్ హాస్పిటల్గా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్

## ప్రతిష్టాత్మకమైన అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్, ఇండియా అవార్డు సాధించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట, హైదరాబాదు కు ప్రతిష్టాత్మకమైన అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్, ఇండియా వారి నుండి బెస్ట్ పేషెంట్ సెంట్రిక్ హాస్పిటల్ విభాగంలో అత్యున్నత హాస్పిటల్ గా అవార్డు లభించింది. దేశంలోని హాస్పిటల్స్ ను సభ్యులుగా కలిగిన అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్, ఇండియా వారు ఏటా నిర్వహించే గ్లోబల్ హెల్త్ కేర్ కాంక్లేవ్ లో భాగంగా దేశంలోని పలు విభాగాలలో సేవలందించే అత్యున్నత హాస్పిటల్స్ కు ఈ అవార్డులను అందజేస్తారు. 2024 కు గాను బెస్ట్ పేషెంట్ సెంట్రిక్ హాస్పిటల్ గా అవార్డు సాధించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు గత ఏడాది కూడా ఈ కేటగరిలో అవార్డుకు ఎంపిక కావడం విశేషం. రెండవ సారి సాధించిన ఈ అవార్డు గాంధీనగర్, గుజరాత్ లో 2 ఫిబ్రవరి సాయంత్రం జరిగిన ప్రత్యేక అవార్డు వితరణ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన డా షైని ప్రియాంక, ఆపరేషన్స్ మేనేజర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ మరియు డా. హర్షిణి, క్వాలిటీ మేనేజర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ డా. గిరిధర్ గ్యాని, డైరెక్టర్ జనరల్, అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్, ఇండియా చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కెటి దేవానంద్, రీజనల్ సీఈఓ, తెలంగాణా మరియు ఆంద్ర ప్రదేశ్ క్లస్టర్, ఆస్టర్ డియం హెల్త్ కేర్ వారు మాట్లాడుతూ రోగి కేంద్రంగా సేవలను నిర్ధారించి తగిన విధంగా వాటిని అందేటట్లు చూడడం ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ లక్ష్యమని వివరించారు. ఈ లక్ష్యంలో భాగంగా ప్రతి రోగి యొక్క అవసరాలను ప్రత్యేకంగా గుర్తించి తదనుగుణంగా సేవలు అందించడంతో వారికి స్వాంతన చేకూర్చడంలో విజయవంతమవుతామని అన్నారు. ఈ దిశగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ తీసుకొన్న పలు చర్యల కారణంగా లభిస్తున్న సత్ఫలితాలకు ఈ అవార్డు గుర్తింపు నిస్తూ మరిన్ని మేలైన కార్యక్రమాలు చేపట్టేలా స్ఫూర్తి అందిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు సాధించం పట్ల హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రోగులకు మరింత మెరుగైన సేవలను అందించడంలో ముందంజలో ఉంటామని ప్రకటించారు.

# వనస్థలిపురం సిఐ రవికుమార్ను మర్యాద పూర్వకంగా కలిసిన గద్దె విజయ్నేత

## మెఘా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ను సామాజిక కార్యకర్త గద్దె విజయ్నేత మర్యాద పుర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆదివారం ఎన్జీఓస్కాలనీలోని ఆర్.ఎస్.ఎస్ గ్రౌండ్స్ ప్రశాంతినిలయంలో నిర్వహించతలపెట్టిన ఉచిత మెఘా హెల్త్ క్యాంప్కు హాజరు కావాలని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ను కోరినట్లు విజయ్నేత తెలిపారు. సిఐని కలిసిన వారిలో వెంకట్, సాయి పవన్, రవీందర్రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలితో క్యాన్సర్కు చెక్



## - అరేటే హాస్పిటల్స్ అంకాలజీ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కరణ్ రెడ్డి

హైదరాబాద్, 03 ఫిబ్రవరి 2024: ఆరోగ్యకరమైన జీవనశైలితో క్యాన్సర్కు చెక్ పెట్టవచ్చని అరేటే హాస్పిటల్స్ (గచ్చిబౌలి) హెచ్వోడీ, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, ఆంకాలజీ డైరెక్టర్డాక్టర్ పీ విజయ్ కరణ్ రెడ్డి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఫిబ్రవరి 4వ తేదీని పురస్కరించుకొని ఒక ప్రకటన విడుదల చేశారు. క్యాన్సర్ పై అవగాహన పెంచడానికి శక్తివంతమైన వేదికగా ఇది పని చేస్తుందన్నారు. ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి సమిష్టి ప్రయత్నాలు అవసరమన్నారు. ఇది క్యాన్సర్ రోగులకు సంఘీభావం తెలిపే రోజన్నారు. వ్యక్తులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, సంస్థలు, క్యాన్సర్ సంరక్షణ, నివారణను ముందుకు తీసుకెళ్లడానికి ఏకం అవుతారన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యకలాపాలు ప్రతి సంవత్సరం ఒక థీమ్ చుట్టూ ఎంకరేజ్ చేయబడుతుందన్నారు. 2024 థీమ్ 'క్లోజ్ ది కేర్ గ్యాప్' అన్నారు. ఇది క్యాన్సర్ కేర్పై దృష్టి సారిస్తుందన్నారు. ఈ థీమ్ క్యాన్సర్ కేర్ యాక్సెస్లో అసమానతలను, అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రతి ఒక్కరికి నేపథ్యంతో సంబంధం లేకుండా అవసరమైన సంరక్షణ అందిస్తుందని తెలిపారు. 2021లో 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నిర్ధారణ అయ్యాయన్నారు. ప్రతి 8మంది మహిళల్లో ఒకరు తమ జీవితకాలంలో రొమ్ము క్యాన్సర్తో బాధపడుతున్నారని తేలిందన్నారు. (రొమ్ము క్యాన్సర్ అత్యంత సాధారణ క్యాన్సర్) **ఈ వ్యాధిని ఎలా అరికట్టాలి?** 1. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి/సరిగ్గా తినాలి 2. ధూమపానం మానేయాలి. మీ చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరినీ ధూమపానం మానేయమని, పొగకు దూరంగా ఉండమని ప్రోత్సహించాలి. 3. పొగాకుకు దూరంగా ఉండాలి. 4. మద్యపానాన్ని నియంత్రించాలి. ధూమపానంతో మద్యపానాన్ని ఎప్పుడూ కలపకూడదు. 5. మీరు పని చేసే, నివసించే చోట పర్యావరణం పట్ల అప్రమత్తంగా ఉండాలి. కాలుష్య కారకాలకు దూరంగా ఉండాలి. 6. 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలి. 7. మీ ఫ్యామిలీలో ఎవరికైనా రొమ్ము, అండాశయం లేదా పొట్ట, పెద్దప్రేగులలో సమస్య ఉండే చరిత్ర ఉంటే.. మిమ్మల్ని మీరు క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. మీకు కావలసిందల్లా సంవత్సరానికి ఒకసారి సగం రోజు కేన్సర్ చెక్ కోసం వెచ్చించాలి. 8. క్యాన్సర్ అనేది మరణ శిక్ష కాదని, మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, సమాజానికి తెలియజేయండి. అన్ని క్యాన్సర్లలో 70 శాతం ముందుగానే గుర్తించినప్పుడు నయం చేయగలం. క్యాన్సర్ తరువాత సాధారణ జీవితం సాధ్యమవుతుంది. ఇది వాస్తవం.క్యాన్సర్పై పోరాటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉంటుందన్నారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ విధానాల కోసం నిధుల సేకరణ ఈవెంట్లలో పాల్గొనాలన్నారు. క్యాన్సర్ పరిశోధనలకు మద్దతు ఇవ్వడానికి,సహకరిం చడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. స్థానిక క్యాన్సర్ సపోర్ట్ గ్రూపుల కోసం స్వచ్ఛందంగా పని చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. క్యాన్సర్పై సానుకూల చర్యల ద్వారా మనం క్యాన్సర్ను జయించగలం అనే నమ్మకంతో చేతులు కలుపుదామని పిలుపునిచ్చారు.



చర్లపల్లి డివిజన్ లో వివిధ కాలనీలో దోమల నివారణకు జరుగుతున్న ఫాగింగ్ పై కప్రా సర్కిల్ సూపర్ వైజర్ పరమేష్ తో శనివారం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రతి రోజు అయా కాలనీలో విధిగా ఫాగింగ్ చేయాలని,తద్వారా దోమల నివారణ అయ్యేలా చేయాలని తెలిపారు.